హైదరాబాద్ వార్త



## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హాస్య అవధాని శంకర నారాయణ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ప్రముఖ హాస్యావధాని శంకర నారాయణ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో జరిగిన కార్యక్రమంలో త్యాగరాయ గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్‌తో కలిసి శంకర నారాయణ కు ఈ రికార్డ్ ప్రదా నం చేశారు. దేశ విదేశాల్లో వేలాది హాస్యకార్యక్రమాలు నిర్వహించిన శంకర నారాయణ గత 27సంవత్సరాల నుంచి 550 హాస్యావధానాలు చేశారని, త్యాగ రాయగాన సభలోనే 25 గంటల పాటు నిర్విరామ ప్రజా హాస్యావధానం నిర్వహించారని వీటిని గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్ నేషనల్ వారు రికార్డ్ ఇచ్చారని నరేందర్ గౌడ్, కళా జనార్దన్ మూర్తి తెలియజేశా రు. శంకర నారాయణ ప్రపంచవ్యాప్తంగా



శంకర నారాయణకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు పత్రాన్ని అందించిన దృశ్యం

హాస్యావధానాలు చేసి మరిన్ని అవార్డులు, రికార్డులు సాధించి మరిన్ని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని జనార్ధన మూర్తి

## నిమజ్జనం రోజున ఆర్‌టిసి స్పెషల్ బస్సులు

**రాష్ట్ర నలుమూలల నుంచి తరలి రానున్న భక్తులు**

**2500 ప్రైవేటు వాహనాలు సమకూర్చనున్న ఆర్టీఏ అధికారులు**

**హైదరాబాద్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఈ నెల 6వ తేదీన గణేశ్ నిమజ్జనానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ వద్ద జరిగే గణేశ్ నిమజ్జనానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులను ఆయా ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్, ట్యాంక్‌బండ్‌కు తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. చార్మినార్ డివిజినల్ పరిధిలోని బర్కత్‌పురా, ముషీరాబాద్, ఫలక్‌నూమా, కాచిగూడ, మెహిదీపట్నం, రాజేంద్రనగర్ డిపోలు, హయత్‌నగర్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్ 1,2, మిథాని డిపోల నుంచి నిమజ్జనం కోసం ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. కాచిగూడ, రాంనగర్ నుంచి బషీర్‌బాగ్ వరకు, కొత్తపేట, ఎల్‌బీనగర్, వనస్థలిపురం, మిథాని నుంచి ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకు, జామై ఉస్మానియా నుంచి ఇందిరా పార్క్, గచ్చిబౌలి, లింగంపల్లి, రాజేంద్రనగర్ నుంచి లక్డీకాపూల్, పటాన్‌చెరు నుంచి లింగంపల్లి, అఫ్జల్‌గంజ్ నుంచి ఆలిండియా రేడియో వరకు బస్సుల రాకపోకలు కొనసాగించనున్నాయి. గణపతి నిమజ్జన మహోత్సవానికి వాహనాలను అందజేసిందురు ఆర్టీఏ చర్యలు కేవట్టింది. భాగ్యనగర్ గణేశ్

మిగతా 3లో

## జై జై గణేశా.



ఊరేగింపు మార్గాన్ని పరిశీలిస్తున్న హైదరాబాద్ సిపి సివి.ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్ తదితరులు

**అత్యవసర శాఖలన్నీ ఉమాసుతిని సేవలోనే..**

**శోభాయాత్రకు సర్వం సిద్ధం**

**మొత్తం 19 కిమీ పొడవున కొనసాగనున్న ఊరేగింపు**

**30,000 మంది పోలీసులు, కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు**

**ఉత్సవాలపై సీపీ సి.వి.ఆనంద్ స్పెషల్ ఫోకస్**

**వివిధ శాఖల అధికారులతో కలిసి ఊరేగింపు మార్గం పరిశీలన**

**మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు 14కు వాయిదా**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఈ నెల 6న నిర్వహించబోయే గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హైదరాబాద్ సీపీ సివి.ఆనంద్ అన్నారు. ఇందుకోసం ప్రజలు, భక్తులు పోలీసు వారితో సహకరించాలని కోరారు. గణేష్ ఊరేగింపు నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన సిబ్బందితో కలిపి దాదాపు 30,000 మంది పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వీరితో పాటు కేంద్ర బలగాలు కూడా వచ్చాయనీ, వారితో నగరంలో మార్చ్ ఫాస్ట్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి తుది ఏర్పాట్లలో భాగంగా బుధవారం పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి ఉమ్మడిగా ఏర్పడి ఊరేగింపు మార్గాల్లో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో హైదరాబాద్ సీపీ సి.వి. ఆనంద్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, ఆర్.వి. కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అదనపు సీపీ(లా అండ్ ఆర్డర్) విక్రమ్ సింగ్ మాన్, రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు, హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్, ట్రాఫిక్ జాయింట్ సీపీ డి. జోయల్ డెవిస్‌తో పాటు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల జోనల్ డీసీపీలు, హైదరాబాద్ నగర పోలీసుల ఇతర విభాగాల అధికారులు, హెచ్‌ఎండీఏ, ఆర్‌అండ్‌బీ, ట్రాన్స్‌కో, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌అండ్‌ఎస్‌బీ నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**ఊరేగింపు ఇలా..**

బాలాపూర్ గణేష్ మండపము నుండి ప్రారంభమైన ఊరేగింపు మార్గము మొత్తం 19 కి.మీ. పొడవున ఉన్న ఈ మార్గంలో చంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, చార్మినార్, ఎం.జే. మార్కెట్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ వరకు తనిఖీ నిర్వహించారు. ఊరేగింపు మార్గ మధ్యలో ఎత్తుకు సంబంధించిన

మిగతా 3లో

**ట్యాంకు బండ్ వద్ద ఏర్పాట్లు చేయలేదని నిరసన**

3లో



నిరసన వ్యక్తంచేస్తున్న భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు



నారాయణ్ గూడాలో మట్టి గణేశ్‌ను నీళ్లతో నిమజ్జనం చేస్తున్న భక్త బృందం

### గణనాథుని వీడ్కోలుకు అమిత్‌షా రాక

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నగరంలో అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ నెల 6న హైదరాబాద్‌కు రానున్నారు. మధ్యాహ్నం సమయంలో ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై



ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం మోజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఊపందుకున్న నిమజ్జనాలు

**జోరుగా అన్నదానాలు.. ప్రసాదాల పంపిణి**

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మహానగరంలో వినాయక నిమజ్జనాలు ఊపు అందుకున్నాయి. గత బుధవారం వినాయక చవితిన్ని పురస్కరించుకుని మహానగరంలోని వివిధ యువ జన సంఘాలు, బస్తీ సంఘాల ఆద్వర్యంలో వివిధ మండపాల్లో నెలకొల్పిన వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అనేక చోట్ల అన్నదానాలు, ప్రసా దాలను భక్తులకు పంపిణి చేస్తున్నారు. గత ఆదివారం నుంచి మండపాల్లో వివిధ రూపాల్లో నెలకొల్పిన వినాయక ప్రతిమలను కుటుంబ సమే తంగా రాత్రి వేల్లలో ద్విచక్రవాహనాలు, కార్లలో వచ్చి వినాయక దేవున్ని దర్శనం చేసుకోవడం కనిపిస్తోంది.

ఈనేపథ్యంలో గణేష్ శోభయాత్రకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. ఖైరతాబాద్ మహా గణపతి, బాలపూర్ వినాయకుడితోపాటు మహానగరంలో ఏర్పాట్లు చేసిన వినాయక ప్రతిమలను సెప్టెంబర్ 6వ తేది అనంత చతుర్ధశి రోజున నిమజ్జనం చేయడానికి ప్రభుత్వం తరపున శోభయాత్రలో చీమచిట్టు కుమన్న తెలుసుకో వడానికి సిసికెమోరాలు, ఆశ్విక దళాలు, రాపిడ్‌యాక్షన్ పోర్స్, అదనపు పోలీసు బలగాలు, టాస్క్‌ఫోర్స్ బలగాలను రంగంలోకి దింపి అనునిత్యం మండపాలను బాంబుస్కాడ్స్, డాగ్ స్కాడ్స్ ద్వారా తనిఖీలు చేస్తున్నారు. కాగా ఈ నెల 4,5 తేదిల్లో జరగనున్న గణేష్ నిమజ్జనానికి వినాయక సాగర్‌కు భారీ సంఖ్యలో విగ్రహాలు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



బుధవారం రాత్రి గణనాథుడ్ని నిమజ్జనానికి తీసుకువస్తున్న భక్త బృందం



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న సిపి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాత వార్త:** భాగ్య నగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 46వ సామూహిక గణేశ్ నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, శశిధర్ రెడ్డి, గోవింద్ రాఠి, అలాగే సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు సివి. ఆనంద్, జి. సుధీర్ బాబు, అవినాష్ మహంతి, వివిధ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ.. తాను జోన్ల వారీగా పోలీసు అధికారులతో సమీక్షా

## గజాననుడు వచ్చే రూట్లలో ప్యాచ్ వర్క్

**ఉత్సవ సమితి నేతలకు అధికారుల హామీ**

సమావేశాలు నిర్వహించానని, ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులందరికీ సూచించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో చెత్తను సరిగా తొలగించడం లేదని, దీనివల్ల వీధి కుక్కల బెడద, ప్రార్థనా మందిరాల వద్ద సంఘటనలు జరిగినట్లు గుర్తు చేశారు. ఈ సమస్యలు శాంతిభద్రతలకు ప్రమాదకరం కాబట్టి, మున్సిపల్ అధికారులు త్వరగా చెత్తను శుభ్రం చేయాలని కోరారు. గణేశ్ నిమజ్జనం సజావుగా జరగడానికి వీలుగా ఊరేగింపు మార్గాల్లో గుంతలు లేకుండా చూడాలని, జీహెచ్‌ఎంసీ అధికారులు పోలీసులతో సమన్వయం చేసుకుని ప్యాచ్ వర్క్‌లు చేపట్టాలని కోరారు. అలాగే, ఊరేగింపులో విగ్రహాల ఎత్తు విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిర్వాహకులను కోరారు. డీజేల వల్ల కలిగే శబ్ద కాలుష్యం, దానివల్ల ఆరోగ్యంపై పడే ప్రభావాల గురించి వివరిస్తూ.. ఈ విషయంలో సహకరించాలని నిర్వాహకులను కోరారు. గణేశ్ ఉత్సవాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు.



## బైక్ స్టంట్లతో పోకిరీల హల్‌చల్

**-రెచ్చిపోతున్న యువతరం- వెకిలి చేష్టలతో మహిళలను వేధిస్తున్న వైనం**

**-మాడిఫైడ్ బైక్ సైలెన్సర్లతో చిత్ర విచిత్ర శబ్దాలు**

**- ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రయాణికులకు ఇబ్బందులు**

**-పోలీసులు దృష్టి సారించాలని ప్రజల డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ రోడ్లపై ఇష్టారీతినా వాహనాలు నడుపుతూ కొందరు ఆకతాయిలు హడలెత్తిస్తున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ తోటి ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాత్రయితే చాలు సిటీ రోడ్లపై నానా హంగామా సృష్టిస్తూ, బైక్‌లకు మాడిఫైడ్ సైలెన్సర్లు ఏర్పాటు చేసుకొని విపరీతమైన సౌండ్‌లతో, ర్యాష్ డ్రైవింగ్‌తో దూసుకుపోతున్నారు. హైదరాబాద్‌లో బైక్ రేసింగ్ సంస్కృతి రోజురోజుకీ విస్తరిస్తోందనే చెప్పాలి. సిటీతో పాటు శివారు ప్రాంతాలలోనూ తెల్లవారుజాము 1 నుంచి 4 గంటల వరకు రేసింగ్‌లు అధికంగా జరుగుతున్నట్లు సమాచారం. వాహనాలు నడిపే సమయంలో భయం.. బాధ్యత లేకుండా యువతరం వ్యవహరిస్తున్నారనీ తోటి వాహనదారులు మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతుంటే.. బైక్ రేసర్లను కట్టడి చేయడానికి స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతున్నామని పోలీసులు చెప్పడం గమనార్హం. మరీ ముఖ్యంగా ఇటీవల కాలంలో ఇతర వాహనాలపై ప్రయాణిస్తున్న యువతులు, మహిళలను తమ వెకిలీ చేష్టాలతో పోకిరీలు వేధిస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్‌ల వలన యువకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి బైక్ రేసర్లను కట్టడి చేస్తుండగా.. కొన్ని రోజులు సైలెంట్‌గా ఉండి మళ్లీ యథావిధిగా బైక్ రేసింగ్‌లు

మిగతా 3లో

## హామీలు, నివేదికలతో సరి..

## ఆచరణ ఏది?



**సర్కారు ఆస్పత్రుల్లో సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం**

**-రుచిలేని భోజనం, అడిగిన రోగులకు ఛీత్కారం - భర్తీకాని ఖాళీ పోస్టులు**

**-అమాత్యులు ఆదేశాలిచ్చిన మారని పరిస్థితి**

**- ఫలితమివ్వని కలెక్టర్ సమీక్షలు, తనిఖీలు**

**గాంధీ, ఉస్మానియాల తీరుపై విమర్శల వెల్లువ**

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు, ఆస్పత్రికి సరిపడా వైద్యులు, ఇతర టెక్నీషియన్‌లు, సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులు చెబుతున్న హామీలు కార్యరూపం దాల్చడం లేదు. అన్ని అర్హతలు ఉన్న వైద్యులను, ఇతర అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం కూడా గాంధీ ఆస్పత్రికి సమర్థులైన అధికారులను, సిబ్బందిని నియమిస్తామని దాదాపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుటి నుంచి చెబుతూనే ఉన్నారు. కాని ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ప్రముఖ వ్యక్తి మృతి చెందిన ఘటనలో గాంధీ ఆస్పత్రిని సందర్శించిన సందర్భంలో రాష్ట్రమంత్రి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. స్వల్ప వ్యవధిలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫలితం మాత్రం దక్కలేదు. కొన్ని నెలల కిందట ఆరోగ్య శాఖ మంత్రి కూడా ఆస్పత్రిని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. సరిగ్గా నెల రోజుల కిందట హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రభుత్వం వైద్యంపై అతంత్య ప్రాధాన్యత ఇస్తుందని, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో అన్ని మౌలిక సదుపాలయాలు కల్పించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి, నివేదిక ఇవ్వాలని కలెక్టర్ హరిచందన దాసరి వైద్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల వైద్య అధి కారులతో ఆసుపత్రులలో కల్పిస్తున్న వసతులు, సదుపాయాలపై మెడికల్ కాలేజీల మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలోనే ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా తెలంగాణలో అతిపెద్ద ఆసుపత్రులైన గాంధీ, ఉస్మానియాలలో వైద్యం పరికరాలతో పాటు, వసతులు సైతం ఉండాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా సదుపాయాలు, వైద్య సిబ్బంది కొరత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతి సిబ్బందిని నియమాకం వంటి అంశాలపై కూలంకుషంగా వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి చర్చించారు. అలాగే గాంధీ ఆస్పత్రిలో సమస్యలను వివరిస్తూ గాంధీ ఆసుపత్రిలో నీటి సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి డాక్టర్లు తీసుకువచ్చారు. ఆసమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశించినప్పటికి సమస్యలు పరిష్కారం మాత్రం అంతంత మాత్రగానే జరిగాయి.

**రోగులకు అందిస్తున్న ఆహారంపై తనిఖీలు శూన్యం....**

రోగులకు ఆందించాల్సిన ఆహారం ఏ మేరేకు పోషకాలు ఉన్నాయో తెలియని పరిస్థితి. రుచిపచి లేని ఆహారం అందజేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. వైద్యులు అరకొర పరిశీలనతో రోగులకు ఆహారం అందుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఆసుపత్రుల్లో చీఫ్ డైటీషియన్ల కొరతే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ వాటి అనుబంధ ఆసుపత్రుల్లో సైతం డైటీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఆసుపత్రుల్లో చికిత్సల కోసం చేరే రోగులకు నిత్యం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందిస్తుంటారు. ఇందుకు ఒక్కో రోగికి రూ. 80, వైద్యునికైతే రూ. 160 ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. రోజూ వండిన ఆహారం చీఫ్ డైటీషియన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేయాలి. ఆహార నాణ్యత, సకాలంలో ఆహారం అందుతోందా... ఇతరత్రా అంశాలను పరిశీలించాలి.

**నిబంధనలకు విరుద్ధంగా...**

ప్రస్తుతం పలు ఆసుపత్రుల్లో

మిగతా 3లో



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులతో శాస్త్రవేత్తలు

## ఉద్యాన పంటలపై మహిళా రైతులకు శిక్షణ

**అత్తాపూర్ సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి ,మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారు సంయుక్తంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటలపై మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఉద్యాన కళశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ డి. లక్ష్మీనారాయణ,జోనల్ రీసర్చ్ హెడ్ డాక్టర్ బి. అనిత కుమారి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మహిళా రైతులకు పండ్ల తోటల పెంపకం, నేల ఆరోగ్య సంరక్షణ చీడపీడల సమగ్ర యాజ మాన్యం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం మొదలైన రంగాలకు చెందిన నిష్ణాతులతో శిక్షణ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభావతి, డాక్టర్ వెంకట రమేష్ ,ముల్కనూరు గ్రామం భీమదేవరపల్లి మండలం హన్మకొండ జిల్లాకు చెందిన 40 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.



ఏడెల్లి అజయ్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తా

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని, ఆయన నివాసంలో కలిసి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు అవ కాశం ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదములు తెలియచేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి అజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియచేశారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో హైదరా బాద్ జిల్లా బీజేపీ నగర ఆఫీస్ కార్యదర్శి మూల రవీందర్‌గౌడ్, కంచె చంద్రశేఖర్ ఉన్నారు.



చంద్ర ప్రకాశ్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, ముప్పిడి మధుకర్, గజ్జెల నాగేశ్ తదితరులు

## చంద్రప్రకాశ్ మృతి పార్టీకి తీరని లోటు: మైనంపల్లి

**కంటోన్మెంట్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రప్రకాశ్ చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్, మాజీ ఎంపీ లగడపాటి రాజ్‌గోపాల్‌లు తెలిపారు. కంటోన్మెంట్‌కు చెందిన సీనియర్ నేత టీ.చంద్రప్రకాశ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లి మార్కెట్ తొలి ఛైర్మన్ ముప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన సంప సభలో వారు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత గజ్జెల నాగేశ్, నాయకులు సురేశ్ యాదవ్, హుస్మాన్, న్యూ క్లబ ఉపాధ్యక్షులు ప్రశాంత్, దర్గరవి, సంతోష్, సతీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న యువకుడి మృతదేహం వెలికితీత

**అత్తాపూర్ సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** హిమాయత్ సాగర్ జలాశయంలో ఓ యువకుడు దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. గాలింపు చర్యలు చేపట్టిన రాజేంద్రనగర్ పోలీసులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు కష్టపడి ఎట్టకేలకు యువకుడు ఆరిఫ్ మృతదేహన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





వేదిక్ మ్యాథ్స్ ఫౌండర్ గాయత్రి రజనీకాంత్‌కి పురస్కారం అందజేస్తున్న దృశ్యం

### అమెరికాలో ఉత్సాహంగా మున్నూరుకాపు

## అసోసియేషన్ మహాసభలు

### వేదిక్ మ్యాథ్స్ ఫౌండర్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలు అమెరికాలోని వర్జీనియాలో ఉత్సాహంగా జరిగాయి. రెండురోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. మహిళల కోసం ప్రత్యేకంగా అందాల పోటీలు, ముగ్గుల పోటీలతో పాటు సంగీత పోటీలు, చిన్నారుల కోసం మ్యాజిక్ షో నిర్వహించారు. అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు, ఇతర వివరాలతో రూపొందించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, టెక్నాలజీ నిపుణులు వేదిక్ మ్యాథ్స్ ఫౌండర్ గాయత్రి రజనీకాంత్‌కి అత్యుత్తమ సామాజిక సేవా పురస్కారం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఆమె ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పట్టా పొంది విదేశాల్లో మాస్టర్స్ కంప్యూటర్స్ కోర్సు చేశారు. 2010లో అమెరికాలో ఉంటున్న భారతీయుల కోసం వేదిక్ మ్యాథ్స్‌ను స్థాపించారు. దాదాపు 15 ఏళ్ళుగా వేదిక్ మ్యాథ్స్ ఎంతో గుర్తింపు సాధించింది. క్లిష్టమైన గణిత సమస్యలకు వేదిక్ మ్యాథ్స్ చక్కని పరిష్కారాలు చూపిస్తూ ఆదరణ పొందింది. ప్రీ ఆల్జీబ్రా, జామెట్రీ, ట్రిగనోమెట్రీతో పాటు గణితంలో పోటీ పరీక్షలకు సంబంధించి ఎంతోమంది విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు అందించింది. విద్యావేత్తగా 2600 మందికి పైగా స్టూడెంట్స్ కు సేవలందించినందుకు గానూ గాయత్రి రజనీకాంత్ ను గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఈ పురస్కారంతో సత్కరించింది. తమ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించి ఈ మహాసభలకు విచ్చేసిన తెలుగు రాష్ట్రాల ప్రముఖులకు మున్నూరు కాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, అధ్యక్షుడు వెంకట్ పెద్ది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ముచ్చటగొల్పిన కృష్ణంతవ పాదశరణం నృత్యరూపకం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ప్రఖ్యాత నాట్యగురు కళాశ్రీ ప్రొఫెసర్ పి.రమాదేవి చిన్నారులు శాస్త్ర సందీప్, వ్యోమ్ సందీప్ కలసి అద్భుతంగా ప్రదర్శించిన కృష్ణం తవ పాదశరణం నృత్యరూపకం చూపరులకు ఎంతో ముచ్చట గొల్పింది. శ్రీకృష్ణుని లీలలు ప్రధానాంశంగా యశోదగా పి.రమాదేవి, చిన్నారి రాధా శ్రీకృష్ణ పాత్రల్లో శాస్త్ర, వ్యోమ్ సందీప్‌ల చిట్టిపొట్టి అడుగుల సవ్వడి, చిన్నారి చేష్టలు, ముద్దులొలికించే మోము, చూడచక్కని నాట్యప్రతిభ, అద్భుత ప్రదర్శన వెరసి వీక్షకులను మైమరపించి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. గాత్రం శ్వేతా ప్రసాద్ నట్టువాంగం రేణుక ప్రసాద్, మృదంగం శ్రీధరాచార్య, వయోలిన్ సాయికుమార్, వేణువు ఉమావెంకటేశ్వర్లు అద్భుతంగా వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.

ప్రముఖ శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ గురు కళాశ్రీ పి.రమాదేవి మాతృమూర్తి మీనాక్షి అమ్మను స్మరించుకొంటూ ప్రతీయేటా ప్రముఖ కళాకారులకు అందిస్తున్న పురస్కారాల్లో భాగంగా పదవ పురస్కార ప్రదానం ఘనంగా జరిగింది. ఈ



కృష్ణంతవ పాదశరణం నృత్యరూపకంలో ఒక దృశ్యం



అవార్డుతో గురు శోవన నారాయణ్‌ను సన్మానిస్తున్న ఎల్వీసుబ్రహ్మణ్యం

కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఐఎ ఎస్ విశ్రాంత అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, విశిష్ట అతిథులు ఆచార్య కోట్ల హనుమంతరావు, నాట్యగురువులు కళాకృష్ణ, భాగవతుల సేతురాం, భారతి, పి.రమాదేవి తదితరులతో కలిసి ప్రఖ్యాన కథక్ నర్తకి గురు శోవన నారాయణ్‌ను ఘనంగా సత్కరించి 10వ మీనాక్షి అమ్మ అవార్డ్ ఫర్ ఎక్సలెన్సీ 2025ను బహూకరించి శుభాభినందనలు తెలిపారు.





అడ్డగుట్ట ఏసీఎస్ నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సి.ఆర్.పి.ఎఫ్.ప్రతినిధులు, డిప్యూటీ ఐఓఎస్ మదన్ మోహన్‌రెడ్డి

## బాలకార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దాలి

### మదన్ మోహన్‌రెడ్డి

**అడ్డగుట్ట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యారంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మురికివాడల్లో నివాసం ఉంటున్న తమ పిల్లలను తప్పని సరిగా పాఠశాలలకు పంపించాలని మారేడ్‌పల్లి డిప్యూటీ ఐఓఎస్ మదన్ మోహన్‌రెడ్డి తెలిపారు. బాలలహక్కు పరిరక్షణ వేధిక ఆధ్వర్యంలో బుధవారం అడ్డగుట్టలోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిల్లలను తప్పని సరిగా పాఠశాలకు పంపించి బాల కార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేధిక జిల్లా కో..కన్వీనర్ రమాదేవి, కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ, ప్రతినిధులు పి.ఎల్.ప్రవీణ్, రామలీలా, నర్సింగ్‌రావ్, కాంపల్లి శ్రీనివాస్, హరి, సాయిబాబా, ఈశ్వర్, హెచ్ఎం. రాజిరెడ్డి, ఎం.వి.పౌండేషన్ ఆర్గనైజర్లు సువర్ణ, సుమలత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో కమ్యూనిటీ హెల్పర్స్‌పై అవగాహన కార్యక్రమ దృశ్యం

## అలరించిన కమ్యూనిటీ హెల్పర్స్ వేషధారణ

**జీడిమెట్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు కమ్యూనిటీ హెల్పర్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 1, 2వ తరగతి విద్యార్థిని విద్యార్థులచే వేషధారణ వేయించి వివిధ రంగాల ఉద్యోగ బాధ్యతలు ప్రజాసేవ, దేశ సేవ ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు చూపించారు. అందుకు తగిన విధంగా తరగతి టీచర్లు బోధనా విధానంలో విభిన్న పద్ధతిలో విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చారు. యావత్ భారతదేశం గర్వించే విధంగా తలెత్తుకుని తిరిగే విధంగా దేశాన్ని కాపల కాసే ఆర్మీ జవాన్లను, చట్టాన్ని న్యాయాన్ని సన్మార్గంలో నడిపించే పోలీసు అధికారులను, ప్రాణాలను రక్షించే డాక్టర్లను, సమాజ సేవ చేసే జిహెచ్ఎంసి లేబర్ కార్మికులను, రాజకీయ వ్యక్తులను, అటెండర్ నుండి కలెక్టర్ వరకు వివిధ రంగాలలో అధికారులను వారు దేశానికి సమాజానికి చేసే సేవలను వర్ణించారు. ప్రత్యేకంగా దేశానికి వెన్నుముకైనా రైతును గురించి విద్యార్థి లోకానికి తెలిపే విధంగా టీచర్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పులతో పాటు సమాజానికి సేవనందించే గొప్ప వారి గురించి కూడా చిన్నారులకు వివరించడమే మా బోధన విధానంలో ప్రత్యేకత అని తెలిపారు. అనంతరం విద్యార్థులను చైతన్యవం తులుగా చేసిన టీచర్స్‌ని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తిరెడ్డి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజ్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ప్రసాద్

## 7న యానిమల్ రైట్స్ మార్చ్

**సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** విగన్స్ ఇండియా మూమెంట్, విగన్స్ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన నగరంలో 'యానిమల్ రైట్స్ మార్చ్–2025'ను నిర్వహిస్తున్నామని విగన్స్ వ్యవస్థాపకుడు సూరజ్, ప్రతినిధి విశాల్ వంశీ, గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రొఫెసర్ గొల్లనపల్లి ప్రసాద్ తెలిపారు. 7 తేదీ సాయంత్రం 3 గంటలకు శిల్పారామం నుంచి బొటానికల్ గార్డెన్ వరకు ఈ మార్చ్ కొనసాగుతుందన్నారు.

బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ఈ మార్చ్‌లో దక్షిణ భారత దేశం నుంచి వందలాది మంది జంతు హక్కుల కార్యకర్తలు పాల్గొంటా రని, ముఖ్య అతిథిగా ప్రముఖ సినిమా దర్శకుడు శశికిరణ్ టిక్కా హాజర వుతారని తెలిపారు. మానవులకు స్వేచ్ఛ, హక్కులు ఎలా ఉన్నాయో జంతువులకు కూడా అలాగే ఉన్నాయని, మానవుడు తన స్వలాభం కోసం జంతువులను చిన్న తనం నుంచి పెంచి ఆ తరువాత దోపిడి చేస్తున్నారని, పోషణ కోసం జంతువుల అవసరం అన్నది కేవలం ఒక అపోహ మాత్రమే నన్నారు. వృక్షాధారిత సంపూర్ణ ఆహారంతో మానవుడు ఆరోగ్యంగా ఉండగలరని, కాని పాలు, మాంసం, గుడ్లు, తేనె ఇవేవి అవసరం కాదని వారు స్పష్టం చేశారు. సమావేశంలో దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన బెన్స్, ప్రతినిధులు అవిష్కార్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవినూతల శశిధర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

## నిమజ్జన ఏర్పాట్లు సరిగా చేయలేదని నిరసన

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** భాగ్యనగర్ గణేష్‌శోభయాత్రలో భాగంగా నిమజ్జనోత్సవానికి సక్రమంగా ఏర్పాట్లు చేయలేదని ట్యాంక్ బండ్‌పై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు బుధవారం నిరసన వ్యక్తంచేశారు. అక్కడ ఉన్న ఇనుప చువ్వలను (జాలీలను)తొలగించేందకు ప్రయత్నించారు.దీంతో రవినూతల శశిధర్, అలెబాస్కర్, గోవింద్‌రాఠి, సంజయ్ గనాటే, డి.ఆనంద్ గుప్తలతోపాటు పలువురు ఉత్సవ సమితి సభ్యులకు, పోలీసులకు తోపులాట జరిగింది. గణేష్ నిమజ్జనోత్సవానికి కేవలం రెండు రోజుల మాత్రమే ఉన్నప్పటికి వినాయక సాగర్, ట్యాంక్‌బండ్‌పై క్రేన్లతోపాటు ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా పూర్తిగా ఇనుప చువ్వలు, (జాలీలు)పెట్టడం పట్ల ఉత్సవ సమితి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అడ్డుగా పెట్టిన ఇనుప జాలీలను తొలగిస్తున్న ఉత్సవ సమితి ప్రతినిధులను పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులకు, ఉత్సవ సమితి ప్రతినిధులకు వాగ్వివాదం జరిగింది. పోలీసులు రంగంలోకి దిగి ఉత్సవ సమితి ప్రతినిధులను అదుపులోకి తీసుకుని పోలీసు వాహనాలల్లో తరలించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని వెంటనే నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌పై క్రేనులు, విద్యుత్ దీపాలు, మొబైల్ టాయిలైట్లు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

**అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి**

ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా సామూహిక గణేష్ నిమజ్జనం అనంత చతుర్ధశి 6వ తేది రోజునే నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు జి.రాఘవ రెడ్డి, ప్రధానకార్యదర్శి డాక్టర్ రవినూతల శశిధర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం ఎగ్జిబిషన్ సొసైటి ఆవరణలో ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌తోపాటు వివిధ విభాగాల అధికారుల సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షులు జి.రాఘవరెడ్డి,ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, గోవింద్‌రాఠి, కోశాధికారి శ్రీరామ్ వ్యాస్ కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావ రణంలో నిమజ్జనం కొనసాగుతుందన్నారు. 25వేల మంది పోలీసు బందో బస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరానికి దేశ వ్యాప్తంగా ఎంతో పేరు ఉందన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడేందుకు గాను పోలీసులకు ప్రజల సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు జోన్ల డిసిపిలు, జిహెచ్ఎంసి, జలమండలి, ట్రాన్స్‌కో, ఆర్టీఏ, ఆర్‌టిసి,ఆర్అండ్‌బి వివిధ విభాగాల అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

**ట్యాంక్‌బండ్ పైనే నిమజ్జనాలు చేస్తాం**

**ముషీరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** వినాయకసాగర్‌లో గణేష్ నిమజ్జనాలకై ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు డిమాండ్ చేశారు. బుధవారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశికుమార్ తదితరులు ట్యాంక్‌బండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యధా ప్రకారం ట్యాంక్‌బండ్ పైనే గణేష్ నిమజ్జనాలు జరిపితీరుతామని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే బారికేట్లను తొలగించి, క్రేన్‌లను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకునే విధంగా, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. 45 ఏళ్లుగా ఇక్కడే నిమజ్జనాలు జరుగుతున్నాయని, వెంటనే ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోతే మండపాల నుంచి వినాయక విగ్రహాలను ఇక్కడకు తరలించి, భక్తులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.





తెలంగాణ కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన బి. జూసన్, శ్యాంసంజవర్ రాజులను సత్కరిస్తున్న టిజిఓ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శ్యామ్, రామారావు

## తెలంగాణ కార్మిక శాఖ కార్యవర్గం ఎన్నిక

**చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా బి.జాసన్, శ్యామ్‌సుందర్ జాజు ఎన్నికయ్యారు. బుధవారం తెలంగాణ కార్మిక శాఖ రాష్ట్ర స్థాయి ఎన్నికలు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస రావు, ఏ సత్యనారాయణ సమక్షంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా పి. శ్రీరామ్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా డా. రామారావు ఈ ఎన్నికలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా సంఘ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో కార్మిక శాఖ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులుగా బి. జూసన్, శ్యాంసంజవర్ రాజు సహా అధ్యక్షులుగా ఎస్ చంద్రశేఖర్ గౌడ్, కోశాధికారిగా యాదయ్య, ఉపాధ్యకులుగా ఎస్.శ్రీనివాస రావు, సహకార్యదర్శులుగా కె. రవీందర్ రెడ్డి, ఏ. సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి సి. హెచ్. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.వినీల, క్రీడల కార్యదర్శిగా కె. రాజు, కార్యవర్గసభ్యులుగా ఏ.సి. వెంకటరమణ, ప్రభాకర్, ఎం.డి. నిజాముద్దీన్, జి. వినోది గార్లు ఏకగీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించడం జరిగింది. ప్రభుత్వ అధికారులుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనిచేస్తూనే ప్రజలతో భాగమై హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సత్య నారాయణ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందిస్తూ అధికారులందరూ ఐకమత్యంతో కేంద్ర సంఘ ఆదేశాల ప్రకారం కార్యాచరణలో అందరూ పాల్గొనాలని తెలియజేశారు. కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, ఉపాధ్యకులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

### సమస్యలు పరిష్కరించకపోతే

## 12 నుంచి నిరవధిక సమ్మె

### హాస్టల్స్ డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ జెఎసి హెచ్చరిక

**ముషీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జీవో నెంబర్ 64ను నిలిపివేసి, పాత పద్దతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్స్‌కు వేతనాలు చెల్లించాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మాడె పాపారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్‌కు లేఖ వ్రాశామని, వారు దీనిపై స్పందించి, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లకు పెండింగ్ వేతనాలన్నీ చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షం ఈనెల 9న ప్రజా భవన్ వద్ద ధర్నా చేపడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం మా సమస్యలపై స్పందించకపోతే ఈనెల 12 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని తెలిపారు.





మున్సిపల్ కార్మికుల మాట్లాడుతున్న రాథోడ్ సంతోష్

## కార్మికులు ప్రమాదల్లో మరణిస్తే 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**నిజాంపేట్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి అమలు చేసి కనీస వేతనం 26000 రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కార్మికులను ఒక్కపూట (8 గంటల)పని విధానం అమలు చేయాలని అలాగే కార్మికులు ప్రమాదల్లో మరణిస్తే 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సిఐటియు నిజాంపేట్ మున్సిపల్ మున్సి పల్ కార్మికుల అధ్యక్షుడు రాథోడ్ సంతోష్ కోరారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధ సిఐటియూ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ ఈ కార్మికుల గురించి ఎవరూ పట్టించుకోరు. కనీసం వారి జీవితాలకు కనీస రక్షణ, కుటుంబాల రక్షణకు జీవిత బీమా కూడా లేని దౌర్భాగ్యపు జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని దశల వారీగా నైనా పారిశుధ్య కార్మికులతో మొదలు పెట్టీ అన్ని రకాల కార్మికులకి మెరుగైన జీతాలు ఇవ్వాలి. వారికి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా వసతులు కల్పించాలి. వారికి నిత్యం ప్రభుత్వం వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

అధ్యక్షులు రాథోడ్ సంతోష్, కార్యదర్శి పెంటయ్య, గౌరవ అధ్యక్షులు వెంకట్రాజ్యం, కోశాధికారి ఎల్లమ్మ, ఉపాధ్యక్షులు కే.లక్ష్మి, ఎం. నరసింహ, సహాయ కార్యదర్శులు పి. నరసింహ, నాగలక్ష్మి మరో 17 మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు సీనియర్ నాయకులు వెంకట్రామయ్య, నాగభూషణ్, యూని యన్ నాయకులు ఎల్లమ్మ, పెంటయ్య, శ్రీను, మనీ, చెన్నయ్య, శ్రీనివాస్, అంజి, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యం

**ముషీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గుర్తు తెలియన వృద్ధుని (70) మృతదేహాన్ని ముషీరాబాద్ పోలీసులు ఆగస్ట్ 31వ తేదీ రాత్రి ఏక్ మినార్ మజీద్ వద్ద ఉన్న జర జారీ కేఫ్ ఫుట్‌పాత్‌పై గుర్తించారు. ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని గుర్తించిన పోలీసులు, అతని గురించి స్థానికులను విచారించగా అతని పేరు, ఊరు ఎవరూ తెలపలేదు. ఆవృద్ధుడు అక్కడే భిక్షాటన చేస్తూ ఉండే వాడని తెలుసుకున్న పోలీసులు మృతదేహన్ని గాంధీహాస్పటల్‌కు తరలించి, భద్రపరిచారు. ఆ వ్యక్తికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.



బాచుపల్లి స్కూల్‌కు స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరి

## కొలిక్కి వస్తున్న జడ్పీ పాఠశాల స్థలం సమస్య

**నిజాంపేట్ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఆగస్టు 30న బాచుపల్లి జడ్పీహెచ్ స్కూల్‌ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేంద్ర సందర్శించి స్కూల్‌కి కావలసిన నూతన భవన నిర్మాణానికి ఉన్న స్థలం కేటాయింపు సమస్య గురించి తెలుసుకున్నారు. స్కూల్ స్థలం కేటాయింపుకై జిల్లా కలెక్టర్ మను చౌదరి, వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఎంపి ఆదేశాల మేరకు బుధవారం కలెక్టర్ ఎమ్మార్వో పూల్ సింగ్, డీఈవో విజయ కుమారి వాటర్ వర్క్స్ ఏఈ సౌమ్య, హెచ్ ఎం రామకృష్ణ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఈఈ రామ్ కుమార్‌లతో కలిసి స్కూల్‌ను సందర్శించారు. సమస్య వివరాలను వారిని అడిగి తెలుసుకొని తక్షణం రాక్ కటింగ్ చేసి స్కూల్ భవనానికి ఆటంకం లేకుండా చేయ వలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్కూలుకి ల్యాండ్ అలా ట్మెంట్, బౌండరీస్ ఫిక్స్ చేయవలసిందిగా ఎమ్మార్వోని ఆదేశించారు. ఎన్నో రోజులుగా స్కూల్ భవన నిర్మాణానికి ఉన్న సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన ఎంపీ ఈటల రాజేంద్రకి, కలెక్టర్ మను చౌదరికి, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, సుబ్బారావులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలాయ్ బలయ్‌కు రావాలని ఆహ్వానం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** హరియాణా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీలను బుధవారం ఆ రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ కలిశారు. ఈ సందర్భంగా అక్టోబరు 3న హైదరాబాద్ నగరంలో విజయదశమి సందర్భంగా పురుస్కరించుకుని నిర్వహించే అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కూడా ఆయన స్వయంగా ఆహ్వానించారు.

## బిసి ఉద్యోగులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలో రిజర్వేషన్ కల్పించిన విధంగానే బీసీ ఉద్యోగులకు అపాయింట్మెంట్, ప్రమోషన్స్‌లో కూడా 42 రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముకురాల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డా.రమ కోరారు. బుధవారం బీసీ కమిషన్ చైర్మన్‌తో జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రిజర్వేషన్ అంశాన్ని కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలో ఇచ్చిన విధంగానే బీసీ ఉద్యోగులకు కూడా అపాయింట్మెంట్‌తో పాటు ప్రమోషన్స్‌లో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేవిధంగా చట్టం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాధిపతులకు తమ ఆధీనంలో పని చేస్తున్న బీసీ ఉద్యోగుల వివరాలు వెంబడే బీసీ కమిషన్‌కు అందజేయాలన్నారు.

# నమ్మిన సిద్ధాంతాన్ని జీవితకాలం పాటించారు

### రచయిత్రి అనిశెట్టి రజిత సంతాప సభలో వక్తలు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** సమాజహితాన్ని కోరేది సాహిత్యమనినమ్మి జీవితకాలమంతా మంచి సమాజాన్ని నిర్మించడం కోసం జీవితకాలం సాహిత్యంలో కలిసి నడిచిన గొప్ప సామాజిక కార్యకర్త, రచయిత్రి, కవయిత్రి అనిశెట్టి రజితని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని జీవితకాలం అనుసరించారని, చివరి శ్వాసవరకు సాహిత్యం పైనే దృష్టిపెట్టారని తెలిపారు. తన ఆశయాల కోసం సంస్థలను ఏర్పాటు చేయడమే కాకుండా కలిసి పనిచేసి ఇబ్బందులను అధిగమించి ఒంటరి పోరాటంతో అనుకున్న గమ్యం చేరారని అభిప్రాయపడ్డారు. ఆమె అకాల మరణం సమాజానికి, సాహిత్యానికి తీరనిలోటని ఘన నివాళులర్పిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. తెలం గాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో అనిశెట్టి యాదిలో అంటూ నిర్వహించిన కార్యక్రమంలో ఆమెతో అనుబంధమున్న పలువురు కవులు, రచయితలు పాల్గొని మాట్లాడి సంతాపం తెలిపారు. ముందుగా తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ డా. నందిని సిధారెడ్డి రజితతో తనకున్న అనుబంధం, జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం సంగిశెట్టి శ్రీనివాస్, నాళేశ్వరం శంకరం, జూపాక సుభద్ర, తిరునగరి దేవికిదేవి, నెల్లుట్ల



ప్రసంగిస్తున్న సిధారెడ్డి తదితరులు

రమాదేవి, జ్వలిత, బ్రహ్మచారి గిరిజ, బండారు విజయ, రామలక్ష్మి, సుమిత్ర, జాజుల గౌరి, శిలాసుభద్రా, మహేందర్, వద్దిరాజు ప్రవీణ్‌కుమార్ తదితర సాహితీవేత్తలు పాల్గొని స్మరించుకుని నివాళులర్పించారు.

## గణనాథుల నిమజ్జనానికి సఫీల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్, బండ చెరువు పై సర్వం సిద్ధం

**-అన్ని విభాగాల సహకారంతో పూర్తయిన నిమజ్జనం ఏర్పాట్లు**

**: డిప్యూటీ కమిషనర్ జాకియ సుల్తానా**



**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త.**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణనాథుల నిమజ్జన వేడుకలను సురక్షితంగా, ఎకో ఫ్రెండ్లీ పద్ధతిలో, సజావుగా నిర్వహించేందుకు మల్కాజిగిరి సర్కిల్‌లో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేశారు. మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌తో కలిసి గురువారం సఫీల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్, బండ చెరువు బేబీ పాండ్‌లలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో నిమజ్జన ఏర్పాట్లపై పలు విషయాలను వెల్లడించారు. డిప్యూటీ కమిషనర్ జాకీయా సుల్తానా మాట్లాడుతూ....గణనాథుల నిమజ్జన ఉత్సవాలను ఎటువంటి అంతరాయం లేకుండా, పర్యావరణానికి అనుకూలంగా నిర్వహించేం దుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం" అని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపారు.

## మైనంపల్లి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ



**మల్కాజిగిరి సెప్టెంబరు3,ప్రభాతవార్త :**
మొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తు అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి ప్రజలందరి తరపున మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ను గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,చంద్ర శేఖర్,రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

## గణేష్ ఉత్సవాల ద్వారా మన సంస్కృతి వైభవాన్ని చాటాలి

**: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**


బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు జ్ఞాపికను అందజేస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ నిర్వాహకులు అనుముల భరత్ కుమార్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాల ద్వారా మన సంస్కృతి వైభవాన్ని చాటాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పేర్కొన్నారు ముసారాంబాగ్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తో కలిసి గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ముసారాంబాగ్ ఎస్ బిఐ బ్యాంకు వద్ద యువశక్తి నిర్వాహకులు గౌర విజయకాంత్, అనుముల భరత్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ అందరూ స్వదేశీ వస్తువులను వాడాలని, స్వదేశీ వస్తువులను కొనాలని, పెద్ద ఎత్తున ఉద్యమంల ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. దేశీయ వస్తువులను వాడి మన దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచాలని, భారతదేశాన్ని ప్రపంచ విశ్వ గురువుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్, జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, బీజేవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు అనుముల భరత్ కుమార్, నాయకులు సండడి సురేందర్ రెడ్డి, గౌర దేవేందర్, మాడిగెల లక్ష్మా రెడ్డి, జక్కా మోహన్ రెడ్డి, సంపత్ ,నరసింహ పాల్గొన్నారు.

## సాగర్ కాంప్లెక్స్ కల్వర్టు వద్ద రాస్తారోకో

**-భూగర్భ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి**


సాగర్ రహదారిపై ధర్నా చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, కాలనీవాసులు.

**వనస్థలిపురం. సెప్టెంబర్. 3. ప్రభాతవార్త**
బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని సాగర్ కాంప్లెక్స్,శ్రీపురం కాలనీ లలో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీవాసులతో కలిసి బుధవారం సాయంత్రం నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై సాగర్ కాంప్లెక్స్ కల్వర్టు వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఎగువ ప్రాంతం లోని కాలనీల డ్రైనేజీ నీరు అటవీ ప్రాంతంలో కి ప్రవహిస్తుండడంతో బుధవారం అటవీశాఖ అధికారులు సాగర్ కాంప్లెక్స్ వద్ద గల కల్వర్టు ను మూసివేశారు. దీంతో ఎగువన ఉన్న సాగర్ కాంప్లెక్స్,శ్రీపురం కాలనీలలో డ్రైనేజీ ఔటలెట్ లేకపోవడంతో డ్రైనేజీ నీరు కాలనీలలో ప్రవేశిస్తుంది. కాలనీవాసుల ద్వారా సమాచారం అందుకున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి కాలనీవాసులతో కలిసి మూసిన కల్వర్టు ను తెరవాలని అటవీ శాఖ అధికారులతో వాగ్వాదం జరిగింది. దీంతో కార్పొరేటర్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. అటవీశాఖ అధికారులు తమ తప్పేమీ లేదని,అటవీప్రాంతంలో కి డ్రైనేజీ రాకుండా జలమండలి అధికా రు చూసుకోవాలని చెప్పడంతో, వెంటనే కార్పొరేటర్ లచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలిసి సాహెబ్ నగర్ రిజర్వార్ వద్ద గల జలమండలి కార్యాలయంలో ధర్నా చేశారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్ర మంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బి.జె.పి. అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎల్.బి.నగర్ బి.జె.పి. ఇంచార్జి సామ రంగారెడ్డి,పాల్గొన్నారు.


లండన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన నాదర్‌గుల్ నివాసి తర్రె చైతన్య యాదవ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## మలక్‌పేట కేర్ హాస్పిటల్స్‌లో ఉచిత ఆర్థోపెడిక్, కార్డియాక్ కన్సల్టేషన్‌లు

**మలక్ పేట ,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
ముందస్తు రోగ నిర్ధారణ, ఆరోగ్య సమస్యల నివారణ, అందరికీ చేరువైన వైద్య సేవల కోసం మలక్ పేట కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఉచిత ఆర్థోపెడిక్ నిపుణుల కన్సల్టేషన్‌లు, అదేవిధంగా ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఉచిత కార్డియాలజీ కన్సల్టేషన్‌లు అందుబాటులో ఉంచినట్టు ఆసుపత్రి నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా మలక్ పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గుండె, ఎముకల సమస్యలతో బాధపడుతున్న రోగులకు ముందస్తు వైద్య సలహాలు, నివారణ చికిత్స, రెండవ అభిప్రాయం వంటి సేవలు అందించడానికి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని వివరించారు. మలక్‌పేట కేర్ హాస్పిటల్స్‌లో కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ సీనియర్ నిపుణులు రోగులను ప్రత్యక్షంగా సంప్రదించి, వారికి సరైన సమాచారం, మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా ఆరోగ్యంపై సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయం చేస్తారని తెలియజేశారు. కేర్ హాస్పిటల్స్‌లో మా ప్రాధాన్యత ఎప్పటికీ రోగి కేంద్రీకృత సేవలేనని పేర్కొన్నారు. ఈ కొత్త కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు గుండె, ఎముకల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్యం అందించాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. ముందుగానే వ్యాధి గుర్తించి, సకాలంలో చికిత్స చేస్తే ప్రాణాలను కాపాడొచ్చని తెలిపారు. రోగి మొదటి సారి డాక్టర్‌ను సంప్రదించినా, లేదా రెండో అభిప్రాయం కోసం వచ్చినా.. వారి ఆరోగ్య ప్రయాణంలో ప్రతి దశలో కేర్ హాస్పిటల్స్ తోడుగా ఉంటుందని మేము నమ్మకంగా చెప్పగలమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు ప్రతి



వివరాలను వెల్లడిస్తున్న ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తదితరులు

సంవత్సరం ఒక నెలపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందించాలని పిలుపునివ్వడం జరిగిందని, ఈ ఆలోచనకు అనుగుణంగా, మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ ప్రతి గురువారం ఉచిత ఆర్థోపెడిక్ కన్సల్టేషన్‌లు, ప్రతి శుక్రవారం ఉచిత కార్డియాక్ కన్సల్టేషన్‌లను ప్రారంభించిందని తెలియజేశారు. ఈ ఉచిత సంప్రదింపులు అన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఛాతీ నొప్పి, ఊపిరి బిగుసుకుపోవడం, గుండె దడ, అధిక రక్తపోటు, తల తిరగడం, పాదాలలో వాపు లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు శుక్రవారం గుండె వైద్యులను సంప్రదించవచ్చునని, అదేవిధంగా కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, మోకాళ్లు–తుంటి కఠినత, ఆర్థ్రైటిస్, ఎముక పగుళ్లు, క్రీడా గాయాలు లేదా నడవడంలో, రోజువారీ పనుల్లో ఇబ్బందులు ఉన్నవారు గురువారం ఆర్థోపెడిక్ నిపుణుల వద్ద ఉచిత సంప్రదింపులు పొందవచ్చునని వివరించారు. మరింత సమాచారం, రిజిస్ట్రేషన్, అపాయింట్‌మెంట్ కొరకు 040 6165 6565 లో సంప్రదించాలని కోరారు.

## కెసిఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తాడు : మంద సంజీవరెడ్డి

**బోడుప్పల్ , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ చేపడితే ఎవరు భయపడరని ఈ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంల బయటికి వస్తాడని బోడుప్పల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన సమయంలో అనేకమంది విభేదించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోతే తెలంగాణ ప్రాంత ప్రజలు అన్ని రంగాల్లో వెనుకబడిపోతారని, కరెంటు ఉండదని, వ్యవసాయం వెనుకబడుతుందని, నక్సలిజం పెరిగి అభివృద్ధి పనులు జరగవని, విమర్శించారని గుర్తు చేశారు. ఇటు వంటి విమర్శలు చేసిన అనేకమంది నేడు అధికారంలో కొనసాగుతూ తెలంగాణను అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ సాధించిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించిన ప్రజలు 10 సంవత్సరాల పాటు ఆయనను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని,అందుకు తగ్గట్టుగా పనిచేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లారని, రైతుబంధు ,రైతు బీమా, వంటి వినూత్న సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలంగాణ ప్రజలను ఆదుకున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఉన్న తీరుగానే బోడుప్పల్ ,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సైతం అవినీతి రాజ్యమేలుతుందని, పదవీకాలం ముగిసినప్పటికీ మాజీ మేయర్లు , మాజీ కార్పొరేటర్లు అన్ని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమకు నచ్చిన విధంగా పనులు చేసుకుంటున్నారని, రెండు మున్సిపాలిటీల పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు.మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులను కార్యక్రమాలకు ఎలా ఆహ్వానిస్తారని, వారి ఆదేశాలను ఎందుకు పాటిస్తున్నారని మంద సంజీవ రెడ్డి ప్రశ్నించారు.అధికారుల తీరు మారకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,కొత్త రవి గౌడ్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బోడుప్పల్ లో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ , మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ,తదితరులు

## కెసిఆర్ చేసిన భాగీరథ కృషి ఫలితమే కాళేశ్వరం ప్రాజెక్ట్ : జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి,సెప్టెంబర్ 03 ప్రభాతవార్త ;**
తెలంగాణ రైతుల కన్నీళ్లు తుడిచేందుకే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన భాగీరథ కృషి ఫలితమే కాళేశ్వరం ప్రాజెక్ట్ అని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి నాయకులతో కలిసి పాల్గొని నల్ల బ్యాడ్జ్ లు ధరించి రాస్తా రోకో చేపట్టి బీడు భూముల్లో నీళ్ల పారించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిన అపర భగీరదుడు కేసీఆర్ పై సీబీఐ కేసులా ? సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్ర పాలనలో 60 ఏళ్లపాటు తెలంగాణ రైతులు, రైతు కూలీలు పడిన బాధలు వర్ణనాతీతమని నేతలు గుర్తుచేశారు. స్వరాష్ట్రం వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో చేసిన సంస్కరణలతో తెలంగాణ, దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం కోసం కేసీఆర్ రేయింబవాళ్లు శ్రమించారని, దీని వలన లక్షలాది రైతులకు నీరు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేసీఆర్‌ను బద్నాం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్కుతున్న విషాన్ని తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,వరికల శ్రీనివాస్,కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




## బాలాపూర్ గణేషునికి కలెక్టర్లు, కమిషనర్ల పూజలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో జరిగే గణేష్ నిమజ్జనోత్సవాల్లో ఆది గణనాథునిగా శోభాయాత్రలో పేరొందిన ప్రఖ్యాత బాలాపూర్ విఘ్నేశ్వరుడిని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన పలువురు ఉన్నత అధికారులు దర్శించుకున్నారు. హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లతో పాటు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు బాలాపూర్‌కు విచ్చేసి భువనగిరి స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ తరహాలో నిర్మించిన బాలాపూర్ గణేష్ మండపాన్ని సందర్శించారు. అనంతరం వారు భారీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారందరినీ గణేష్ ఉత్సవ సమితి తరపున అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి సన్మానించి మినీ లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. అయితే అధికారులందరూ సామూహిక గణేష్ శోభాయాత్ర జరిగే రూట్‌ను స్థానిక మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి తదితర పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు.


బాలాపూర్ గణేషుడికి పూజలు చేసిన హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, పోలీస్ కమీషనర్ సివి ఆనంద్, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్ తదితరులు

## లండన్ రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి సబితారెడ్డి పరామర్శ

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** గ్రేట్ బ్రిటన్‌లోని లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన విద్యార్థి తర్రె చైతన్య యాదవ్ కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం లండన్ వెళ్లిన నాదర్‌గుల్ గ్రామానికి చెందిన తర్రె ఐలయ్య యాదవ్, మంగమ్మల చిన్న కుమారుడు చైతన్య అక్కడి స్నేహితులతో కలిసి కారులో వెళ్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన సంగతి విదితమే. అయితే విషయం తెలుసుకున్న సబితారెడ్డి బుధవారం నాదర్‌గుల్‌కు వచ్చి మృతుని తల్లిదండ్రులతో పాటు నాయనమ్మను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని సూచించిన ఆమె అక్కడి నుండే ఫోన్‌లో ఎంబసీ అధికారులతో మాట్లాడి చైతన్య మృతదేహం త్వరగా రప్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. సబితారెడ్డి పరామర్శ సందర్భంగా భాగ్యనగర్ సొసైటీ పిఏసి ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, నాదర్‌గుల్ మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ యెల్చల మమతారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఇంద్రపల్లి యాదగిరి, స్థానికులు మర్రి చిన్న నర్సింహారెడ్డి, తిరుపల్లి సుధాకర్ యాదవ్‌లతో పాటు పలువురు ఉన్నారు.


మృతుడి తండ్రి తర్రె ఐలయ్య యాదవ్‌ను ఓదారుస్తున్న సబితా ఇంద్రారెడ్డి

## పూజలందుకుంటున్న గణనాథులు


పూజలు నిర్వహిస్తున్న సామ సుందర్‌రెడ్డి, సామ స్వప్న

**సైదాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ లోని వివిధ కాలనీలు, బస్తీలలో ఏర్పాటు చేసిన గణనాధుడి మండపాలను యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నలు సందర్శించి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్‌రెడ్డి మాట్లాడుతూ గణనాధుడి నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద మధుకర్‌రెడ్డి పూజలు


: పూజలు నిర్వహిస్తున్న జంగం మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జంగం మధుకర్‌రెడ్డి ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని ఎస్.ఎన్.రెడ్డి నగర్, శంకేశ్వర్ బజార్, బాలాజీనగర్, డిఎస్ నగర్, భాను నగర్, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాధుడి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండప నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

## గణనాధుడి మండపాల వద్ద అన్నదానాలు


అన్నదానం చేస్తున్న సమరసింహారెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** భక్తుల నిత్య పూజలందుకుంటున్న గణనాధుడి మండపాల వద్ద అన్న దానాలు నిర్వహిస్తున్నారు. సైదాబాద్ మెయిన్ రోడ్డులోని గణనాధుడి మండపం వద్ద పొల్ట్రీ సంఘం రాష్ట్ర నాయకులు బద్దం సమర సింహా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సమరసింహారెడ్డి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ప్రజల మనిషి : కాంగ్రెస్


వైయస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న షరీఫ్, కిషోర్‌గౌడ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల మనిషి అని కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా లింగాల కిషోర్‌గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ విద్య ఆరోగ్యం బాగుండాలని వైయస్సార్ ఎప్పుడు పరితపించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదే కృష్ణారెడ్డి, జహంగీర్‌బాబాగౌడ్, బొగ్గరపు వరుణ్ కుమార్, లింగాల భాషాగౌడ్, జావిద్, పిట్ల రవికుమార్, రాజేందర్‌రెడ్డి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుంచి జాతీయ కరాటే పోటీలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో 29వ జాతీయ స్థాయి కరాటే పోటీలను ఈనెల 14వ తేదీన బొమ్మకు బాలయ్య గార్డెన్ లో జరగనున్నాయి.ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ స్టేట్ నారాయణ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే పోటీలు శారీరక దృఢత్వంతో పాటు ఆత్మ సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సంస్థ వ్యవస్థాపకులు అధ్యక్షులు కరాటే మల్లికార్జున గౌడ్, ఛైర్మన్ సదాశివుడు జాతీయ స్థాయిలో సుమారు 12 రాష్ట్రాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం పట్ల అభినందించారు. పోటీల్లో సుమారు 1500 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ కనబరచాలన్నారు. కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మాస్టర్లు శ్రీనివాస్, వెంకటేష్, ప్రసాద్ గౌడ్, నారాయణ పాల్గొన్నారు.

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి : డిసిపి



**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పండుగలు సోదర భావాన్ని పెంపొందిస్తాయని డీసీపీ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త ఆధ్వర్యంలో మహాగణపతి 38వ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి బహుమతులను ప్రధానం చేశారు.

## వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు


ఉప్పల్‌లో వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు నిర్వహించారు. ఉప్పల్ న్యూభరత్‌నగర్, భగాయత్, పాత ఉప్పల్, వెంకటేశ్వరకాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీల నేతలు, ఉత్సవ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో వినాయక మండపాల వద్ద కార్పొరేటర్ల పూజలు


చిలుకానగర్‌లో వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** చిల్కుకానగర్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంతో పాటు, డ్డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని మండపాల సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు అనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## లెనిన్‌నగర్, మీర్‌పేట్ వైకుంఠ ధామాల అభివృద్ధికి చర్యలు: సబితా ఇంద్రారెడ్డి


మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పర్యటిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్, లెనిన్‌నగర్ వైకుంఠ ధామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సుందరీకరణ చేయిస్తున్న మీర్‌పేట్ పెద్ద చెరువుకు ఇరు వైపులా ఉన్న ఈ రెండు స్మశానవాటికలను బుధవారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఇందులో భాగంగా స్మశానవాటికలో అదనంగా దహనవాటికలను నిర్మించాలనీ అదే విధంగా ఖాళీ స్థలాలను సిసి చేయించాలని సూచించారు. అంత్యక్రియల కోసం వచ్చే వారు కూర్చొనడానికి ఏర్పాట్లు చేయాలనీ అదే విధంగా వెయిటింగ్ హాల్‌ను నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిఇఇ వేణుగోపాల్, స్థానిక మాజీ ఎంపిటిసి జె.శ్రీనివాస్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, జిల్లెలగూడ మాజీ కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మనం చేసే మంచి పనిలో గణేశుడి ఆశీస్సులు ఉంటాయి : కార్పొరేటర్ రాగుల


ప్రశాంత్ నగర్‌లో గణేషుడికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాగుల,నెలపాటి

**వనస్థలిపురం. సెప్టెంబర్. 3. ప్రభాతవార్త :**
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో ప్రశాంత్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు మండపాన్ని స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి దర్శించుకుని గణనాథుడి కి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే ప్రతి మంచి పనిలో ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉంటాయన్నారు.ప్రశాంత వాతావరణంలో గణేశుడి పండుగను జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ప్రశాంత్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నెలపాటి రామారావు, కార్యదర్శి లగ్గోని శ్రీధర్ గౌడ్,ఈశ్వరమ్మ యాదవ్,బాలాజీ, సాయికిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సలీం నగర్ షిరిడి సాయి సంస్థాన్ దేవాలయంలో కమిషనర్ సివి ఆనంద్ ప్రత్యేక పూజలు

**మలక్ పేట ,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
సలీంనగర్ షిర్డీ సాయి సంస్థాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు కమిషనర్ సివి ఆనంద్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముసారంబాగ్ డివిజన్ కా ర్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ , సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైత న్యకుమార్, అడిషనల్ డీసీపీ శ్రీకాంత్, టాస్క్ ఫోర్స్ డిసిపి అందె శ్రీనివాసరావు, మలక్ పేట ఏసిపి సుబ్బరామిరెడ్డి, ట్రాఫిక్ చంద్రకుమార్, మలక్ పేట్ ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్సై తేజ నా యక్, నాయకులు సండడి సురేందర్ రెడ్డి, బొక్క మధుసూదన్ రెడ్డి, రామచందర్, దినేష్ పాల్గొన్నారు.


రామంతాపూర్ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు